LIFE SPRING MINISTRIES

# 7-దినముల సవాలు:
# పరిశుద్ధాత్మతో లోతైన సహవాసము

Ps Joyce Daniel
LifeSpringMinistriesSG
WWW.LIFESPRINGMINISTRIES.CO

LIFE SPRING MINISTRIES

# 1వ రోజు

## పరిశుద్ధాత్మ సన్నిధి గమనికలో ఉండటం.

## లేఖనం: యోహాను 14:16-17

### అభ్యాసము

మీ దినము ప్రారంభమున పరిశుద్ధాత్మను ఆహ్వానించండి.
మీ సహాయకుడిగా, ఆదరణకర్తగా మరియు మార్గదర్శిగా ఆయనను అంగీకరించండి.

### ప్రార్థన:

పరిశుద్ధాత్మ దేవా, ఈ రోజు నేను మిమ్ము ఆహ్వానిస్తున్నాను. మిమ్ము నా సహాయకుడిగా, ఆదరణకర్తగా, మరియు నిరంతర సహచరునిగా నేను అంగీకరిస్తున్నాను. ప్రతి క్షణంలో మరియు ప్రతి నిర్ణయంలో నీ సన్నిధిని నేను బలముగా అనుభవించటానికి సహాయము చెయ్యండి. నా స్వంత అవగాహనపై ఆధారపడకుండా, మీపై పూర్తిగా ఆధారపడనివ్వండి. నా హృదయాన్ని నింపి, నన్ను నడిపించండి, మరియు నా పరిసరాలని మీ సన్నిధితో నింపండి. పరిశుద్ధాత్మ దేవా మిమ్ము ఘనపరుస్తున్నాను మరియు నన్ను స్వాధీనం చేసుకోమని మిమ్ము ఆహ్వానిస్తున్నాను. యేసు నామంలో, ఆమెన్.

Ps Joyce Daniel
LifeSpringMinistriesSG
WWW.LIFESPRINGMINISTRIES.CO

LIFE SPRING MINISTRIES

# 2వ రోజు

## పరిశుద్ధాత్మ స్వరము వినుట

## లేఖనం: యెషయా 30:21

## అభ్యాసము

దేవుడు మాట్లాడాలని కోరుకుంటున్నారు. ఆత్మ మెల్లని స్వరముని వినడానికి మీ హృదయాన్ని సిద్ధపరచండి .

## ప్రార్ధన:

ప్రభువా, నీ దాసుడు ఆలకించుచున్నాడు, ఆజ్ఞ నిమ్ము. నా ఆత్మలో నెమ్మది ఉంచి, ప్రతి పరధ్యానముల నుండి నన్ను తప్పించండి. మీ మెల్లని స్వరాన్ని వినడానికి నా చెవులను మరియు ఆలస్యం చెయ్యకుండ పాటించడానికి నా హృదయాన్ని సున్నితంగా చెయ్యండి. పరిశుద్ధాత్మా దేవా, నిశ్శబ్దంలో లేదా వాక్యం ద్వారా నీ ప్రేరేపణలకు ప్రతిస్పందించటానికి నన్ను సున్నితంగా చెయ్యండి. అన్నింటికంటే మించి మీ స్వరాన్ని గుర్తించటానికి నాకు నేర్పుము. నేను మిమ్ము నమ్మి, మీరు నడిపించినట్లే నడవటానికి నిర్ణయించుకున్నాను.
యేసు నామంలో, ఆమెన్.

Ps Joyce Daniel
LifeSpringMinistriesSG
WWW.LIFESPRINGMINISTRIES.CO

LIFE SPRING MINISTRIES

# 3వ రోజు

## ఆయన ప్రేరేపణకు విధేయత చూపడం

**లేఖనం: రోమా 8:14**

**అభ్యాసము**

విజ్ఞాపన చేసేవారు త్వరగా విధేయత చూపాలి. ఆలస్యముగా విధేయత చూపడం అవిధేయత.

**ప్రార్థన:**

పరిశుద్ధాత్మా దేవా, ఆలస్యం చేయకుండా నేను విధేయత చూపడానికి కృపను ఇవ్వండి. మీరు మాట్లాడేటప్పుడు నేను సందేహించకుండ లేదా రెండవ ఆలోచన చెయ్యకుండా మీ నడిపింపుపై స్పందించడానికి మరియు ధైర్యంగా పనిచేయడానికి నన్ను త్వరపెట్టండి. నేను ప్రతిఘటించిన లేదా ఆలస్యం చేసిన సమయాలకు నన్ను క్షమించండి. పూర్తిగా లొంగిపోవటానికి పూర్తిగా అందుబాటులో ఉండటానికి, మీ అడుగులలో నడవడానికి నాకు శిక్షణ ఇవ్వండి. నా విధేయతతో మీ చిత్తం నా ద్వారా నెరవేరడానికి తలుపులు తెరవబడును గాక . యేసు నామంలో, ఆమెన్.

Ps Joyce Daniel
LifeSpringMinistriesSG
WWW.LIFESPRINGMINISTRIES.CO

## 4వ రోజు

ఆత్మలో విజ్ఞాపన చేయుట

## లేఖనం: రోమా 8:26-27

అభ్యాసము

పరిశుద్ధాత్మను మీ ద్వారా విజ్ఞాపన చేయనివ్వండి. మీ మాటలు, ఆలోచనలు మరియు భారాలను ఆయనకు అప్పగించండి.

ప్రార్థన:

పరిశుద్ధాత్మా దేవా, ఈ రోజు మిమ్ము ఆశ్రయిస్తున్నాను. నా అవగాహనకు మించి ప్రార్థించడం నాకు నేర్పించండి. నా మాటలను, నా ఆలోచనలను, నేను మోసే ప్రతి భారాన్ని మీకు అప్పగిస్తున్నాను. ఉచ్చరింప శక్యముకాని మూలుగులతో నా పక్షముగా విజ్ఞాపన చెయ్యండి. తండ్రి హృదయానుసారముగా మరియు ఆయన చిత్తానుసారముగా ప్రార్థించడానికి నాకు సహాయం చేయండి. నా ప్రార్థన జీవితాన్ని స్వాధీనం చేసుకోమని నేను మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాను. మీ శక్తి ప్రవహించే మరియు పరలోక ఉద్దేశ్యాలు భూమిపై జన్మించే పాత్రగా నన్ను మార్చండి. యేసు నామములో, ఆమెన్.

## 5వ రోజు

### ప్రత్యక్షత పొందుకొనుట

### లేఖనం: 1 కొరింథీయులు 2:10

### అభ్యాసము

దేవుని లోతైన మర్మాలను ఆత్మ వెల్లడి పరుస్తారు. అంతర్దృష్టి మరియు దైవిక జ్ఞానాన్ని ఆశించండి.

### ప్రార్థన:

పరిశుద్ధాత్మా దేవా, దేవుని లోతైన విషయాలను నాకు బయలుపరచండి. ఉపరితలం దాటి చూడటానికి నా కళ్ళను మరియు దైవిక అంతర్దృష్టిని పొందడానికి నా హృదయాన్ని తెరవండి. నేను మీ నుండి వినడానికి నన్ను నేను సిద్ధపరచుకుంటాను. లోకజ్ఞానాన్ని మించిన ఆధ్యాత్మిక అవగాహన మరియు జ్ఞానాన్ని నాకు ఇవ్వండి. నేను మిమ్ము వెతుకునప్పుడు పరలోక రహస్యాలు బయలుపరచండి. మీ సత్యానికి అనుగుణంగా ప్రార్థించడానికి, మాట్లాడటానికి మరియు పనిచేయడానికి నన్ను మీ జ్ఞానంతో నింపండి. యేసు నామంలో, ఆమేన్.

LIFE SPRING MINISTRIES

## 6వ రోజు

పరిశుద్ధాత్మ అడుగులలో నడవడం.

లేఖనం: గలతీయులు 5:25

అభ్యాసము

ఈ రోజు మీ అడుగులు, నిర్ణయాలు మరియు సమయాన్ని క్రమపరచమని పరిశుద్ధాత్మ దేవుని అడగండి.

ప్రార్థన:

పరిశుద్ధాత్మా దేవా, నా నడకను మీ నడకతో క్రమపరచండి. ముందుగా పరుగెత్తకుండా, వెనుకబడకుండా మీతో పాటు నడవటానికి నాకు నేర్పించండి. నా ప్రణాళికలు, నిర్ణయాలు మరియు సమయాన్ని మీ చేతుల్లోకి అప్పగిస్తున్నాను. ఈరోజే నా అడుగులు నిర్దేశించండి. మీ చిత్తానికి అనుగుణంగా లయబద్ధంగా నడవడానికి, నీ ప్రేరణలకు సున్నితంగా మరియు మీ దిశలో నమ్మకంగా నడవడానికి నాకు సహాయం చెయ్యండి. నా జీవితం ప్రతిరోజూ మీతో నడవడం వల్ల కలిగే ఫలాలను ప్రతిబింబించనివ్వండి. యేసు నామంలో, ఆమెన్.

Ps Joyce Daniel
LifeSpringMinistriesSG
WWW.LIFESPRINGMINISTRIES.CO

LIFE SPRING MINISTRIES

# 7వ రోజు

ఆత్మీయ యుద్ధంలో పరిశుద్ధాత్మతో భాగస్వామ్యం

**లేఖనం: ఎఫెసీయులు 6:18**

అభ్యాసము

ఆత్మలో యుద్ధం చేయునప్పుడు వ్యూహాత్మకమైన, మరియు లక్ష్యము చేదించే విజ్ఞాపనలో నడిపించండి.

ప్రార్థన:

పరిశుద్ధాత్మ దేవా, నా చేతులకు యుద్ధమును నా వ్రేళ్లకు పోరాటమును నేర్పించండి. నేను మీ వ్యూహానికి మరియు బలానికి లోబడి ఉన్నాను. లక్ష్య చేదన చేసే విజ్ఞాపనలోనికి నడిపించండి. ఏమి బంధించాలో, ఏమి విప్పాలో మరియు విజయంలో ఎలా నిలబడాలో నాకు చూపించండి. నన్ను సర్వాంగ కవచంతో కప్పి, నా వివేచనకు పదును పెట్టండి. నేను శరీరపరంగా కాకుండా , మీ శక్తితో యుద్ధం చేస్తాను. మీ ఆజ్ఞ ప్రకారం నడిచే యోధునిగా నన్ను లేవనెత్తండి. యేసు నామంలో, ఆమెన్.

Ps Joyce Daniel
LifeSpringMinistriesSG
WWW.LIFESPRINGMINISTRIES.CO